# నైపుణ్యం తోనే.. విజయ శిఖరం

- భాస్కర్ ఇంజనీరింగ్‌లో ఘనంగా టెక్నో ఫెస్ట్
- ప్రతిభా వంతులకు ఉద్యోగ సోపానాలు




హైదరాబాద్ మార్చి 8 నవభూమి ప్రతినిధి: భాస్కర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల ప్రతిభకు మెరుగులు దిద్దేందుకు కళాశాల యాజమాన్యం పలు రకాల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు తరుచూ నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ఇంజనీరింగ్ విద్యార్థులలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పట్ల మరింత ఆసక్తిని రగిలించేందుకు టెక్నో సాగా పేరుతో టెక్నికల్ ఫెస్ట్ ఇటీవల నిర్వహించింది. అధ్యాపక బృందం, విద్యార్థుల సంయుక్త భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ ఫెస్ట్ విద్యార్థులలో దాగి ఉన్న అద్భుతమైన ప్రతిభను వెలికి తీసింది. కళాశాల ఆడిటోరియంలో అత్యంత సమర్థంగా నిర్వహించిన ఈ ఫెస్ట్ ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రతిభా పాటవాలు నలుచెరుగులా పాకాయి. శనివారం ఉదయం 11:00 గంటలకు ప్రారంభమైన టెక్నో సాగా ఫెస్ట్ కు విద్యార్థుల నుంచి అపూర్వ స్పందన లభించింది. తాజా ట్రెండింగ్ టెక్నాలజీ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం, వారి నైపుణ్యాలను ప్రదర్శించ డానికి వారిని ప్రోత్సహించడం టెక్నో సాగా లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు సమావేశమై, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి ఈ ఫెస్ట్ దోహద పడింది. విద్యార్థులు సాంకేతిక రంగంలో సంచలనాత్మక ఆవిష్కరణలను ప్రదర్శించడానికి టెక్నో సాగా ముఖ్య వేదికగా నిలిచింది. విద్యార్థులు సుసంపన్నమైన సాంకేతిక పరిజ్ఞానానికి, ఆధునికతను మేళవించి ఉన్నతమైన ఉద్యోగ అవకాశాల కల్పనకు టెక్నోసాగా రాచబాటను ఏర్పరిచింది. సిఎంఆర్ టెక్నికల్ క్యాంపస్‌లో ఘనంగా సాగిన ఈ టెక్నోసాగా ఆద్యంతం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. జె. నరసింహా రావు ప్రత్యేక పర్యవేక్షణలో కొనసాగింది. సాంకేతిక రంగంలో తలమానికంగా నిలిచే అనేక నూతన ఆవిష్కరణలు ప్రదర్శించిన భాస్కర్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అన్నింటా ప్రశంసలు దక్కాయి. టెక్నో సాగా లో మూడు ఉత్తేజకరమైన అంశాలు చోటు చేసుకున్నాయి. పోస్టర్ ప్రజెంటేషన్‌లు, ప్రాజెక్టఎక్స్‌పో మరియు వెబ్ క్రాఫ్టర్లు ఈ ఉత్సవంలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల సాంకేతిక భాగస్వామ్యం అమూల్యమైన దృక్పథాలను అందించింది. సాంకేతిక రంగంలో.. విద్యార్థులు తమ వంతుగా స్థిరమైన భవిష్యత్తుకు, తమదైన పునాది వేసుకోవడానికి టెక్నో సాగా ఫెస్ట్ చురుకైన పాత్రను పోషించడమే కాక, విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో మరింత సుసంపన్నం చెందడానికి ప్రేరణగా నిలిచింది.

# బీహెచ్ఈఎల్‌లో మహిళా ఉద్యోగుల వాకథాన్

- పాల్గొన్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కెబి రాజా, శ్రీనివాసరావు
- నలుగురు మహిళా మేనేజర్లకు "షీరో" అవార్డు





శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 8: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీహెచ్ఈఎల్ రామచంద్రపురం యూనిట్‌లో శనివారం వాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్.పి.ఇ.పి. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెబి రాజా, పి.ఇ అండ్ ఎస్.డి. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై.శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్లు, పలు విభాగాల అధిపతులు, సీనియర్ అధికారులు, సిఐఎస్ఎఫ్ కమాండెంట్, విప్స్ కమిటీ సభ్యులు, మహిళా ఉద్యోగులు, ఇతర అధికారులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సభను ఉద్దేశించి ప్రసంగించి మహిళా ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వాకథాన్ కార్యక్రమంతో పాటు భెల్ జనరల్ హాస్పిటల్‌లో నిర్వహించిన మరో కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కె.భరణీధర్ రాజా, వై.శ్రీనివాసరావు, హెచ్ఆర్, టిఎ, సి అండ్ పిఆర్, మెడికల్ జనరల్ మేనేజర్ డాక్టర్ సంధ్యా కర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అలోక్ కుమార్ పట్టనాయక్, వైద్యులు, మహిళా ఆసుపత్రి సిబ్బంది జనరల్ హాస్పిటల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలు అధిక సామర్థ్యం కలిగి ఉంటారని, గొప్ప బాధ్యతలు, సవాళ్లను భుజాన వేసుకుంటారని తమ ప్రసంగంలో పేర్కొన్నారు. బహుళ బాధ్యతలను, దయ, బలం, సౌలభ్యంతో సమర్థవంతంగా నిర్వహిస్తారని తెలిపారు. కుటుంబ, సంస్థాగత విజయానికి మహిళలు కేంద్రంగా ఉంటారని, వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాలను చైతన్యంతోనిర్వహిస్తారని ప్రశంసించారు. కుటుంబంలోని పురుషుల అభివృద్ధి, శ్రేయస్సు కూడా మహిళల మద్దతుపై ఆధారపడి ఉంటుందని ప్రస్తావించారు. భెల్ సంస్థ ప్రత్యేక చొరవ తీసుకొని నలుగురు మహిళా సాధకులను గుర్తించడం పట్ల గర్వంగా ఉందని తెలిపారు. బీహెచ్ఈఎల్ రామచంద్రాపురం యూనిట్‌లోని సీనియర్ మేనేజర్ ఉషా రాజేశ్వరి పొనాడ్ల, సీనియర్ మేనేజర్ జె.రత్న కుమారి, మేనేజర్ స్వాతి గోలి, మేనేజర్ ఎస్.విజిత అత్యుత్తమ పనితనం, అడ్డంకులను ఛేదించడం, భవిష్యత్తును నిర్మించడంలో కీలక పాత్ర పోషించినందుకు "షీరో" (మహిళా హీరోలు)గా గుర్తింపు అవార్డుతో గౌరవించి ఘనంగా సత్కరించారు




# నవభూమి

## తెలంగాణ అనుబంధం

09 మార్చి ,2025 ఆదివారం పేజీలు:6

www.epaper.navabhoomi.in



# కేంద్రంతో పోరు

**తెలంగాణ ఎంపీల సంచలన నిర్ణయం**

**రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కీలక నిర్ణయాలు**

**హైదరాబాద్‌లో మెట్రో రైల్ రెండో దశ విస్తరణ**

**మూసీ రివర్ అభివృద్ధి ప్రాజెక్ట్: మూసీ నది పునరుద్ధరణకు కృషి చేయాలన్న డిప్యూటీ సీఎం**



హైదరాబాద్ మార్చి 8 నవభూమి ప్రతినిధి:ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ప్రజాభవన్‌లో జరిగిన తెలంగాణ ఎంపీల సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ప్రజాభవన్‌లో జరిగిన తెలంగాణ ఎంపీల సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పలు హామీలపై చర్చించిన ఎంపీలు, కేంద్రానికి పంపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మొత్తం 28 అంశాలపై చర్చించి, వాటిపై ప్రత్యేక ప్రతిపాదనలు రూపొందించారు. - ప్రధాన ప్రతిపాదనలు ఇవీ: మెట్రో రెండో దశ: హైదరాబాద్‌లో మెట్రో రైల్ రెండో దశ విస్తరణ కోసం కేంద్రం అనుమతులు, నిధుల మంజూరు. మూసీ రివర్ అభివృద్ధి ప్రాజెక్ట్: మూసీ నది పునరుద్ధరణకు అవసరమైన చర్యలు తీసుకోవడం. బాపు ఘాట్ అభివృద్ధి: ఈ ప్రాంతాన్ని గాంధీ సరోవర్‌గా అభివృద్ధి చేయడం. ప్రాంతీయ రింగ్ రోడ్డుకు ఆమోదం: ఓఆర్ఆర్ నుంచి వరకూ రేడియల్ రోడ్ల అభివృద్ధి. గోదావరి-మూసీ నది లింక్ ప్రాజెక్ట్: రాష్ట్ర నీటిపారుదల వ్యవస్థను మెరుగుపర్చేందుకు ప్రణాళికలు. వరంగల్ **భూగర్భ డ్రైనేజీ ప్రణాళిక:** వరంగల్ నగరంలో మౌలిక వసతుల అభివృద్ధి. బందర్ పోర్ట్ - హైదరాబాద్ డ్రై పోర్ట్ హైవే: రాష్ట్ర రవాణా వ్యవస్థను మెరుగుపరచడం. ఎస్‌సీసీఎల్ కోసం బొగ్గు బ్లాకుల కేటాయింపు: సంగారెడ్డి బొగ్గు బ్లాకుల అనుమతులు. సెమీకండక్టర్ మిషన్: తెలంగాణను హైటెక్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి చర్యలు. పీఎస్‌డీఎఫ్ పథకాల మంజూరు: పరిశ్రమల అభివృద్ధికి కేంద్రం నిధుల విడుదల. ఏపీ రీఆర్గనైజేషన్ యాక్ట్ నిబంధనల అమలు: రాష్ట్రానికి రావాల్సిన నిధుల విడుదల. విమానాశ్రయాల అభివృద్ధి: కొత్త ఎయిర్‌పోర్టుల ఏర్పాటు మరియు రైల్వే కనెక్టివిటీ పెంపు. ఖమ్మంలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్: తెలంగాణలో ఉక్కు పరిశ్రమ అభివృద్ధికి ప్రణాళికలు. : **పీఎం మిత్రా పార్క్ పథకం:** కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు. జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు: విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం. - సమావేశానికి హాజరైన ఎంపీలు వీరే.. ఈ సమావేశానికి ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీతో పాటు కాంగ్రెస్ ఎంపీలు హాజరయ్యారు. అయితే బీఆర్ఎస్ బీజేపీ ఎంపీలు గైర్హాజరయ్యారు. సమావేశానికి ప్రత్యేక ఆహ్వానం అందించినప్పటికీ, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ షెడ్యూల్ కారణంగా హాజరు కాలేకపోయారు.

**కేంద్రం నుండి సహకారం ఆశిస్తున్న తెలంగాణ ప్రభుత్వం:** ఈ ప్రతిపాదనల అమలు కోసం తెలంగాణ ఎంపీలు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు సిద్ధమయ్యారు. ముఖ్యంగా రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో కేంద్రం సహకారం అవసరం. మౌలిక వసతుల అభివృద్ధికి, రవాణా మరియు పరిశ్రమల విస్తరణకు కేంద్రం అనుమతులు, నిధుల మంజూరు చేసేలా చర్యలు చేపట్టనున్నారు.

తెలంగాణ అభివృద్ధికి ఈ సమావేశం కీలకంగా మారనుంది. రాష్ట్ర ప్రజల ఆశలు నెరవేర్చేందుకు ఎంపీలు కృషి కొనసాగిస్తున్నారు.

# మీ ఆహ్వానం ఆలస్యంగా అందింది

హైదరాబాద్-నవభూమిబ్యూరో: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఆల్ పార్టీ ఎంపీల సమావేశం (శనివారం) ప్రజాభవన్‌లో జరుగనుంది. ఈ సమావేశానికి రావాల్సిందిగా అన్ని పార్టీల ఎంపీలతో పాటు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్‌లకు స్వయంగా భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు. అయితే భట్టి ఆహ్వానంపై తెలంగాణ బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఎంపీల సమావేశానికి హాజరుకాకూడదని బీజేపీ నిర్ణయించింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టికి కిషన్ రెడ్డి లేఖ రాశారు. భట్టి పంపిన లేఖ ఆలస్యంగా అందిందని.. ఇప్పటికే నిర్ణయించుకున్న కార్యక్రమాల కారణంగా ఆల్ పార్టీ ఎంపీల సమావేశానికి హాజరుకాలేకపోతున్నట్లు లేఖలో కిషన్ రెడ్డి తెలిపారు.భట్టి పంపిన ఆహ్వానం ఆలస్యంగా అందిందని... సమావేశంపై పార్టీలో చర్చించుకునే సమయం లేదని కిషన్ రెడ్డి లేఖలో తెలిపారు.

## జ్యోతి వికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు




**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి మార్చి 08 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలో జ్యోతి వికాస సాంఘిక సేవ సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు దాదాపు 120 మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సిస్టర్ ఏమ్మి, ఏ సునీత, డి రాజేశ్వరి, మెంబర్స్ జ్యోతి, శిరీష, వసంత పాల్గొన్నారు

## ఒక రోజు వ్యవధిలో మామ కోడలు మృతి

**చేగుంట ప్రతినిధి మార్చి 08 (నవభూమి):** ఒకే ఇంటికి చెందిన మామ కోడలు ఒక రోజు వ్యవధిలో మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. చేగుంట మండల లోని మక్కరాజుపేట గ్రామానికి చెందిన సుమలత (35)ఇంట్లో జరిగిన గొడవ కారణంగా పురుగుల మందు తాగింది. దీంతో వెంటనే ఆమెను అంబులెన్స్ లో గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో సుమలతను తరలిస్తుండగా సుమలత మామ ఆరేళ్ల పోశయ్య (65)కు దౌల్తాబాద్ మండలంలోని మాచినపల్లి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే పోశయ్యను ఆర్ వి యం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. మామ పోచయ్య మృతి వార్త తెలుసుకున్న కోడలు సుమలత అపస్మారకస్థితి చేరుకోగా ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. మక్కరాజుపేట గ్రామానికి చెందిన మామ కోడలు ఒకే రోజు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు చోటుచేసుకున్నాయి. మృతి చెందిన సుమలతకు కొడుకు, కూతురు ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**మార్చి 08 (నవభూమి):** ప్రతి గ్రామ పంచాయితీని అభివృద్ధిపథంలో తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది అని చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏల్పటి అశోక్ కుమార్ అన్నారు.శనివారం చౌడాపూర్ మండల కేంద్రంలో ఈ రోజు  నిదులు 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను మండల గ్రామ ప్రజలతో కలిసి ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీలు అభివృద్ధి చెందినపుడే దేశం కూడా అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు చౌడాపూర్ మండల కేంద్రానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గారి సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తను అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం.గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదయ్య ఉమాపతి రెడ్డి.యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము చిన్నయ్య. కృష్ణయ్య అంజి.గోపాల్ మలయ్య. సంపత్ సత్యం సాయి.శరత్ కుమార్.మణికంత. గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి-** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, సమానత్వం, సాధికారత సాధించేలా ముందుకు నడవాలనీ అంజనిపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి అన్నారు.శనివారం జిల్లా కేంద్రం లోని చున్నం బట్టి వాడలోని సంస్థ కార్యాలయం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ  అమ్మగా, ఆలిగా ఉంటూ మానవుడి మనుగడకు అండగా ఉంటున్న ఆడబిడ్డలందరూ అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమం లో అంజనీ పుత్ర సంస్థ డైరెక్టర్ లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- సామాజిక అభివృద్ధిలో మహిళల పాత్ర అపారం
- మహిళల అభ్యున్నతికి సంబంధించిన చట్టాలు సక్రమంగా అమలైతేనే వారికి న్యాయం
- అత్యాచారాలు, భ్రూణహత్యలు ఇంకా కొనసాగుతుండటం బాధాకరం
- మాటల్లో కాకుండా చేతల్లో ప్రభుత్వాలు పని చేస్తేనే మార్పు సాధ్యం
- వాకర్స్ అసోసియేషన్ మహిళా ప్రతినిధి శ్రీమతి వడ్డేపల్లి సునీత దేవి



**మహబూబాబాద్ టౌన్ మార్చ్ 8, నవభూమి:** కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి వాకర్స్ అసోసియేషన్ మహిళా ప్రతినిధి శ్రీమతి వడ్డేపల్లి సునీత దేవి అధ్యక్షత వహించగా, వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ఎనిమిది మంది మహిళలు శ్రీమతి కె. గిరిజ (స్కూల్ అసిస్టెంట్, జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్), శ్రీమతి ఆంగోతు పద్మ (అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్), ఆర్. రమాదేవి, తప్పెట్ల కళ్యాణి, ఎస్. రమాదేవి (ఆర్టీసీ ఉద్యోగి), దండెం మణి ప్రసన్న (జూనియర్ అసిస్టెంట్, ఏసీటీవో కార్యాలయం), మునిసిపల్ స్వీపర్ శ్రీమతి పుచ్చకాయల లక్ష్మి, విమలను సన్మానించారు ఈ సందర్భంగా మహిళా ప్రతినిధి సునీత గారు మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి సంబంధించిన చట్టాలు సక్రమంగా అమలైతేనే వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. అలాగే, అత్యాచారాలు, భ్రూణహత్యలు ఇంకా కొనసాగుతుండటం బాధాకరమని, మాటల్లో కాకుండా చేతల్లో ప్రభుత్వాలు పని చేస్తేనే మార్పు సాధ్యమని అభిప్రాయపడ్డారు.

కార్యక్రమంలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ, అధ్యక్షులు ఎన్. వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, గౌరవ సలహాదారులు మైస నాగయ్య, మైస శ్రీనివాస్, కమిటీ బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, పులి దామోదర్, మేడ వెంకటేశ్వర్లు, రాచకొండ ఉపేందర్, పెద్ది వెంకన్న, బిక్షం, పగడయ్య, మద్దెర్ల రాజన్న, నరసింహారావు, దేవేందర్ రెడ్డి, దేవ్ సింగ్, మోహన్, ప్రభాకర్, సాగర్, గోనే శ్యామ్ రావు, లక్ష్మయ్య, నాగేశ్వరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలకే పరిమితమైన స్త్రీ హక్కులు

- విశ్రాంత అదనపు కార్యదర్శి జూపాక సుభద్ర, రచయిత్రి,






**మహబూబాబాద్ టౌన్, మార్చి 8, నవభూమి:** అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపిటిఎఫ్) ఆధ్వర్యంలో మహిళా సదస్సు టీపిటిఎఫ్ భవన్‌లో నిర్వహించారు.   ఈ సదస్సుకు టీపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఏ. సువర్ణ అధ్యక్షత వహించగా, ముఖ్య వక్తగా హాజరైన జూపాక సుభద్ర (రచయిత్రి, విశ్రాంత అదనపు కార్యదర్శి) దశాబ్దాల పోరాటాలు  మహిళా అభ్యుదయ పరిణామాలు అనే అంశంపై ప్రసంగించారు.  ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా హక్కులు కేవలం చట్టాలకే పరిమితమైపోయాయి, కానీ అవి ఆచరణలో పూర్తిగా విఫలమయ్యాయని వ్యాఖ్యానించారు. మహిళా సదస్సు అనేది ప్రత్యేకంగా శ్రామిక మహిళలకు సంబంధించినదని, ఇప్పటికీ 20% మహిళలు మాత్రమే వ్యవస్థీకృత రంగంలో పని చేస్తుండగా, 80% మంది మహిళలు అవ్యవస్థీకృత రంగంలో శ్రమిస్తున్నారు అని తెలిపారు. అంతర్జాతీయ శ్రామిక పోరాట దినం వెనుక 140 మంది మహిళల రక్తం కలిసి ఉంది. కనీస వేతన హక్కుల కోసం పోరాడిన వారి త్యాగాల ఫలితమే ఈ ప్రత్యేక దినం అని ఆమె గుర్తుచేశారు. బహుజన కులాల్లో సతీసహగమనం కనిపించకపోయినా, జోగిని వ్యవస్థ అట్టడుగు వర్గాలకు చెందినదిగా, దేవదాసి వ్యవస్థ ఉన్నత వర్గ స్త్రీలకు సంబంధించినదిగా అభివర్ణించారు.  సమాజంలో మహిళల రక్షణ కోసం బాల్య వివాహాలను అరికట్టడంతో పాటు, వితంతు వివాహాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. ఇల్లు శుభ్రం చేయడానికి చీపిరి అవసరమైనట్లే, సమాజంలో మార్పు కోసం కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.  అంతేకాకుండా, అభివృద్ధి చెందిన దేశాల్లోనూ మహిళా వేతన వివక్ష కొనసాగుతుందని, నల్లజాతీయులకూ తెల్లజాతీయులకూ వేతనాల్లో వ్యత్యాసం కనిపిస్తూనే ఉందని అన్నారు. స్వతంత్ర భారతదేశం 76 సంవత్సరాలు పూర్తయినా, తెలంగాణ రాష్ట్రంలోని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లలో పురుషులు మాత్రమే ఉన్నారు, మహిళలకు అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి అని ఆమె విమర్శించారు.  న్యాయవ్యవస్థలోనూ లింగ అసమానత స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం 754 మంది పురుష న్యాయమూర్తులు ఉన్నప్పటికీ, మహిళా న్యాయమూర్తుల సంఖ్య కేవలం 107 మాత్రమే అని తెలిపారు. మహిళా సాధికారత కోసం పురుషుల సహకారం తప్పనిసరని ఆమె అన్నారు.  ఈ మహిళా సదస్సులో టీపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్, ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు చుంచు శ్రీశైలం, సోమారపు ఐలయ్య, జిల్లా బాధ్యులు చీకటి ఉపేందర్, బొల్లం శ్రీనివాస్, వై. సాయిబాబా, రాచకొండ ఉపేందర్, కొండం జనార్ధన్, తాళ్లూరి రవీందర్, సంఘు శ్రీనివాస్, పి. రవీందర్ రెడ్డి, కె. గిరిజ, సబియా భాను, డి. పద్మ, జి. నిర్మల, ఊకే పద్మ, గుజ్జు కృష్ణవేణి, శ్రీకళ, సీనియర్ నాయకులు సోమా విష్ణువర్ధన్, యాదగిరి, సారెడ్డి రామలింగారెడ్డి, గుండ్ల విజయ్ కుమార్, సజ్జనము విద్యాసాగర్, వై. యాకయ్య, ఏ. బాబురావు, తీగల రమేష్, బి. సురేష్, నరసింహ రాజు, సురేందర్, కదిరే ప్రభాకర్, ఈక ఆదినారాయణ, వి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సదస్సుకు 100 మందికి పైగా ఉపాధ్యాయులు హాజరై మహిళా సాధికారతపై చర్చించారు.

# పరకాల బాలుర పాఠశాలకు ఫ్రిడ్జిని బహుకరించిన- హమీద్ సైలని బాబా





**ఓగులాపూర్ సైలని నగర్ మార్చి 8 (నవభూమి):** ఓబులాపూర్ సమీపంలో నిర్వహించబడుతున్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పరకాల బాలుర 1పాఠశాల మరియు కళాశాలకు సైలని బాబా దర్గా పీఠాధిపతి హమిద్ బాబా సైలని పిల్లలు ఉపవాసాలు ఉండి మరియు పిల్లల దాహం తీర్చడానికి ఎండ తీవ్రత పెరుగుతుండడంతో పిల్లలకు చల్లని నీళ్లు అందించడానికి హమీద్ సైలని బాబా తన సొంత డబ్బులతో 40 లీటర్ల వాటర్ కూలర్ ను (ఫ్రిడ్జిని) బహుకరించడం జరిగింది ఈ పాఠశాలలో చదువుతున్న వవిద్యార్థుల విద్యాభ్యాసం చాలా చక్కగా ఉందని మరియు విద్యార్థులు ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిల్లలని ఆశీర్వదించి చదువులో రాణిస్తే భవిష్యత్తులో ఎలాంటి సమస్యలనైనా ఎదుర్కోవచ్చని మరియు సామాజిక ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని బాబాగారు విద్యార్థులకు తెలియపరచడం జరిగింది పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హాట్కార్ మాట్లాడుతూ బాబా విద్యార్థుల పట్ల చూపుతున్నటువంటి ప్రేమ మరియు విద్యార్థుల కోసం అందించిన ఫ్రిడ్జ్ పట్ల ఆనందం వ్యక్తపరుస్తూ బాబాకి ధన్యవాదాలు తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో సైలని బాబా దర్గా సభ్యులు మరియు కళాశాల ,పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయురాలు బృందం పాల్గొనడం జరిగింది, హమీద్ సైలని బాబా

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించిన తాజా మాజీ ఎంపీపీ మసుల శ్రీనివాస్

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సోదరిలను సన్మానించిన తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్

**చేగుంట మార్చు 9 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆవరణలో అంతర్జాతీయ మహిళ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా చేగుంట మండల కేంద్రంలోని చేగుంట గ్రామ పంచాయతీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సఫాయి కార్మికులకు లిచేగుంటమాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్లి కుటుంబ సమేతంగా హాజరై మహిళ సఫాయి కార్మికులను సన్మానించి చీర కానుకను సఫాయి మహిళ కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేగుంట తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ గ్రామపంచాయతీ సిబ్బంది తలారి లింగం శ్రీనివాస్ సఫాయి కార్మికులు ఆనంద్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించిన స్థానిక ఎస్సై కే శ్వేత









**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి మార్చి 08 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలోఅంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ అఫ్ గౌతమి మంచిర్యాల ఆధ్వర్యంలో పిఆర్సి ఉస్కామల్ల పున్నం చందు, సహకారం తో ఉచిత కుట్టు మిషిన్ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవం నీ ఘనంగా నిర్వహించడం జరిగింది. భీమారం మండల ఎస్సై కే శ్వేతా ని మరియు మండల సోషల్ వర్కర్స్ నీ గౌట్ టీచర్స్ నీ కేక్ కట్ చేసిన అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానిచడం జరిగింది. ఈ కార్యక్రమం లో క్లబ్ సెక్రటరీ ఉదయ్ కిరణ్, ఎడ్ల శ్రీనివాస్ జీఎంటీ కోర్డినేటర్ చంద్రమోహన్ గౌడ్, ఒద్దుల రాజేందర్, ఎం వెంకటేశ్వర్లు, మండల నాయకులు పోడేటి రవి, జే రాజ్ కుమార్, శ్రీనివాస్ రాపల్లి రాజన్న, చేకుర్తి సత్యనారాయణ రెడ్డి, పెంద్రు జ్యోతి శ్రీనివాస్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి
- మహిళ సంఘాల బలోపేతం కోసం మహిళలకు వడ్డీ లేని రుణాలు
- ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి





**పరిగి,మార్చి 8 (నవభూమి)** దోమ మండల కేంద్రంలో ఐ కె పి ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి స్వగృహ క్యాంటీన్ ను పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని ఇందిరమ్మ రాజ్యం,ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని పేర్కొన్నారు.ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయమన్నారు.ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని,ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని,అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం తీసుకుంటున్న చర్యల వల్ల పది మందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారని అన్నారు.ఇందిరా శక్తి క్యాంటీన్,పెట్రోల్ బంకులు, గ్రామీణ ప్రాంతాల్లో పౌల్ట్రీ, పాడి పశువుల పెంపకం వంటి వినూత్న పథకాలు ప్రారంభించామన్నారు. మహిళా సంఘాలకు వ్యాపారం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వము వడ్డీ లేకుండా రుణ సదుపాయం కల్పిస్తున్నామని వెల్లడించారు.ఇందిరమ్మ రాజ్యం ,ప్రజా ప్రభుత్వంలో మహిళలందరూ సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. మహిళా సంఘం సభ్యురాలుగా ఉండి ఏదైనా ప్రమాదంలో మృతి చెందితే వారికి 10లక్షల ఇన్సూరెన్స్ లోన్ బీమా అందిస్తున్నామని మహిళా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న తమ ప్రభుత్వాన్ని,తమను మహిళలందరూ దీవించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి,ఏ ఎం సి డైరెక్టర్ శాంత కుమార్,ఏఎంసీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బద్రి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు శివ కుమార్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ యాదయ్య గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రాములు నాయక్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ చక్రధర్ రెడ్డి, అనంతయ్య బాసుపల్లి,కాంగ్రెస్ నాయకులు రాములు గౌడ్, మొగులయ్య గౌడ్, శంకర్ నాయక్,చాపల శ్రీనివాస్, ప్రేమ్ సింగ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మండల అధ్యక్షుడు కొలుపుల రామస్వామి ఆధ్వర్యంలో డప్పు చప్పుల ప్రదర్శన



**చేగుంట మార్చి 9 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం గాంధీ చౌరస్తా వద్ద శనివారం రోజున చేగుంట మండల్ కేంద్రలో ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి ఆధ్వర్యంలో డప్పుల నినాదం డప్పుల ప్రదర్శన చేయడం జరిగింది వర్గీకరణ అమలు చేయడంలో భాగంగా వర్గీకరణలో ఏ బి సి డి లు గా కాకుండా ఏ బి సి గా మూడు గ్రూపులు చేయడం అందులో కొన్ని లోపాలు 09 శాతం అంటున్నారు మరియు మాదిగలకు రావాల్సింది 11 శాతం కోరుతున్నాం నాలుగు గ్రూపులుగా ఏ బి సి డి లుగా వర్గీకరణ చేయాలి మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలి అలాగే సరైన మార్గంలో న్యాయంగా ఎవరి వాటా వాళ్లకు వచ్చే విధంగా వర్గీకరణ అమలు చేయాలి ప్రభుత్వం అని ప్రభుత్వాన్ని డప్పుల సప్పుడుతో డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోపాల్గొన్నవారు మద్దూరి కృష్ణ రాష్ట్ర నాయకులు బక్క సాయి బాబా కోశాధికారి కొలుపుల రామస్వామి ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షులు మాందాపురం చిన్న ఎల్లం మండల్ కార్యదర్శి సంజీవులు మల్లయ్య వీరప్పట్నం ఎల్లం పులిమామిడి ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొనడం జరిగింది

## మహిళా కానిస్టేబుళ్లకు ఘన సన్మానం



**రామకృష్ణాపూర్ - నవభూమి -** అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకునీ, పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళ ఆఫీసర్స్, కానిస్టేబుళ్లను పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా రాజశేఖర్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం అనేది కత్తిమీదసాము లాంటిదని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరి సమస్యలకు పరిష్కారం చూపిస్తూ,బాధితులకు న్యాయం జరిగేలా అనునిత్యం వారికి అందుబాటులో ఉంటూ, సమర్థవంతంగా విధులను నిర్వహిస్తున్న మహిళ ఆఫీసర్స్ ను, మహిళ సిబ్బందిని సత్కరించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో రెండవ ఎస్ఐ లలిత, డబ్ల్యుఎ ఎస్ఐ రజిత, మహిళ కానిస్టేబుళ్లు స్వాతి,రమ్య శ్రీ, సిబ్బంది పాల్గొన్నారు

# 8వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 8 (నవభూమి )-** వికారాబాద్ జిల్లా కార్యదర్శి చైతన్య మహిళా సంఘం అలవేలు మాట్లాడుతూ భారతదేశంలో పర్యావరణ విద్వాంసానికి వ్యతిరేకంగా మణిపూర్, ఛత్తీస్గఢ్, లడక్,లో ప్రజలు ముఖ్యంగా మహిళలు పోరాటాలు చేస్తున్నారు. దేశంలో ఆపరేషన్ కాగర్ పేరుతో కేంద్ర బలగాలు అక్కడ వేలాదిగా పోలీస్ క్యాంపులు పెడుతూ, మహిళలపై చేస్తున్న లైంగిక దాడులు హింస హత్యలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారు. విత్తనాలు, కెమికల్ ఫ్యాక్టరీలకు వ్యతిరేకంగా భూమి కోల్పోయే వారు చేస్తున్న పోరాటాలలో మహిళలే ముందుంటున్నారు. జాతుల పోరాటాల్లో బి.ఎస్.ఎఫ్, పోలీసులు చేస్తున్న అణిచివేతను కూడా మహిళలు ప్రతిఘటిస్తున్నారు. అంతర్జాతీయ, జాతీయ పోరాటాలు దేనిని సూచిస్తున్నాయి? మహిళలపై ఎక్కువ అవుతున్న హింస, హక్కుల ఉల్లంఘన, పెరుగుతున్న స్త్రీ పురుష వివక్ష. ఈ పరిస్థితుల్లో మహిళ అభివృద్ధిని ఎలా ఆశించగలం? ఉన్నత న్యాయస్థానాలు సైతం నేడు మహిళా వ్యతిరేక తీర్పులు ఇస్తూ తమకున్న పితృ స్వామిక భావాజాలాన్ని ప్రదర్శిస్తున్నాయి. లైంగిక నేరాలు ఎక్కువవుతున్న నేపథ్యంలో తెలంగాణలో 72వ ప్రపంచ సుందరి అందాల పోటీలో హైదరాబాదులో ప్రారంభం అవుతున్నాయి. 1996లో ప్రపంచ సుందరి పోటీలో బెంగళూరులో జరిగితే చైతన్య మహిళా సంఘంతో పాటు ప్రగతిశీల మహిళ సంఘం ఇతర మహిళా సంఘాలు ఈ పోటీలను నిరసిస్తూ, ఆందోళన చేసి అరెస్ట్ అయ్యారు. ఫలితంగా గత 20 ఏళ్లుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇవి పెట్టలేదు. ఈ పోటీలకు వ్యతిరేకంగా అందరం ఐక్యతతో ఉద్యమించాల్సిన అవసరం ఉంది. మనదేశంలో కుటుంబ హింస తీవ్రంగా పెరగడంతో పాటు దాని రూపాలు దారుణంగా ఉంటున్నాయి. ఎన్నో ఉద్యమాల ఫలితంగా వచ్చిన 498 ఏ ను ఎత్తేసే ప్రయత్నం తీవ్రంగా జరుగుతుంది. కుల దురహంకరణ హత్యల వల్ల భర్తలు చనిపోతే బతుకు నా భార్యలు ఒంటరి వారు అవుతున్నారు. బాల్యవివాహాల వల్ల చిన్న వయసులో ఉన్న యువతుల మానసిక శారీరక ఆరోగ్యం దెబ్బతింటుంది. మహిళా




అక్షరాస్యత పురుషులతో పోలిస్తే సగం కూడా లేదు, నైపుణ్యంతో చేసే ఉద్యోగాలు,మహిళలకు ఉండవు, కాబట్టి తరచుగా వీరు ఉద్యోగాల నుంచి తీసివేయబడుతున్నారు. ప్రభుత్వం నడుపుతున్న గురుకుల ఆశ్రమ పాఠశాలలో సరైన పర్యవేక్షణ లేక అత్యాచారాలు హత్యలు జరుగుతున్నాయి. ఈ పాఠశాలల్లో తరచు ఫుడ్ పాయిజన్ జరగడం వల్ల విద్యార్థులు రోగాల పాలవుతున్నారు. మొత్తంగా భూస్వామ్య కార్పొరేట్ సామ్రాజ్యవాదాలను వ్యతిరేకిస్తూ శ్రీ విముక్తి సాధనలో పయనిస్తూ, తమకున్న హక్కులను కాపాడుకుంటూ మహిళలు స్వయంగా నిర్ణయిధికారం, ఉపాధి అవకాశాల కోసం విద్యా, వైద్య రంగాల్లో సమానత్వం కోసం పోరాడాలని పిలుపునిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య రచయితల దేవకి దేవి, వాయిస్ ఆఫ్ ఎర్త్ అరుణ్యో జ్యోతి, జనం సాక్షి చీఫ్ ఎడిటర్ ముజ్ బూర్ రెహమాన్, చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ బి. జ్యోతి, దళిత రత్న అవార్డు గ్రహీత జగదీష్, వికారాబాద్ జిల్లా ధర్మ సమాజ్ పార్టీ కన్వీనర్ రవీందర్, విద్యార్థులు, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి జూపల్లి కృష్ణారావు హామీతో దీక్ష విరమించిన సిపిఎం పార్టీ నాయకులు

- గ్రామ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన జూపల్లి కృష్ణారావు

**వీపనగండ్ల, మార్చి 9 నవభూమి -** సిపిఎం గోపాల్ దీన్నే గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని మార్చి 7,8 తేదీలలో గ్రామంలోని బస్టాండ్ దగ్గర రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు దీక్ష శిబిరాన్ని సందర్శించి సమస్యలపై ఇచ్చిన వినతి పత్రాన్ని తీసుకుని పరిశీలన చేసి, పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ,,, గ్రామానికి గతంలో మూడు బస్సుల రవాణా సౌకర్యం ఉండేదని,ఇప్పటికి ఒక బస్సు మాత్రమే గ్రామానికి వస్తుందని దీనివల్ల ప్రజలు జిల్లా కేంద్రానికి, మండల కేంద్రానికి పనుల నిమిత్తం రవాణా చేయడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామానికి వివిధ సమయాల ప్రకారం మూడు బస్సులు నడపాలని, గోపాల్ దీన్నే నుంచి పుల్గర్ చర్ల, కల్వరాల, గోవర్ధనగిరి గ్రామాలకు లింకు బీటీ రోడ్లు నిర్మించాలని, 357 సర్వే నెంబర్ భూ సమస్యను పరిష్కరించాలని. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మంత్రికి తెలిపారు. ఇప్పటికీ కొంతమంది రైతులకు రుణమాఫీ ,రైతు భరోసా ఇవ్వలేదని వెంటనే అందరికీ వేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని వారు కోరారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ



సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ ఉందని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సమస్యలు చెప్పుకోవడానికి వీలు లేకుండా నిర్బంధాలు ఉండేవని గుర్తు చేశారు. అనంతరం దీక్షలో కూర్చున్న సిపిఎం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, సిపిఎం గ్రామ నాయకులు శేఖర్ రెడ్డి, వెంకటయ్య, నిరంజన్, భాస్కర్, రంగస్వామి గౌడ్, చంద్రయ్య, రాముడు, కురుమయ్య, అబ్దుల్లా, కృష్ణయ్య, వెంకటేష్ ,మౌలాలి, నారాయణ, వెంకట రాజయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామంలో రైతులు, మహిళలు పాల్గొన్నారు

# సమష్టి ఉద్యమాలతోనే మహిళా చట్టాలు, హక్కులు కాపాడుకోవాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

**కొత్తగూడెం మార్చి 8 నవభూమి ప్రతినిధి:** సమిష్టి ఉద్యమాలతోనే మహిళలకు, మహిళా చట్టాలు, హక్కులను పరిరక్షించుకోవాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా సమితి ఆద్వర్యంలో చుంచుపల్లి మండల సిపిఐ కార్యాలయం రజబ్ అలీ భవన్లో శనివారం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ ను కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన మహిళా సదస్సులో సాబీర్ పాషా మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో నాటి నుంచి నేటి వరకు పాలకులు మహిళల అభ్యున్నతికి చేసింది శూన్యమన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని అనాదిగా పోరాడుతున్నా నేటికి అమలుకు నోచుకోవడం లేదన్నారు. రోజురోజుకు మహిళలపూ దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నా వీటిని అరికట్టేందుకు ఉన్న చట్టాలను ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. బ్రూణ హత్యలు, ఆడపిల్లల అమ్మకాలు, హింస, వివక్షత వంటి దుశ్చర్యలను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాజంలో స్త్రీకి సంపూర్ణ గౌరవం దక్కినపుడు, చట్టాలను పకడ్బందీగా అమలు చేసినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని, ఆదిశగా ప్రభుత్వాల చర్యలు చేట్టాలని లేనిపక్షంలో మహిళల ఆగ్రహాన్ని చవిచూడకతప్పదని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని చాలా దేశాల్లో శ్రామిక మహిళల పోరాట దినంగా జరుపుకుంటారని గుర్తు చేశారు. అన్యాయానికి గురవుతున్న మహళలను చేరదీసి వారికి దక్కేవరకు మహిళా సమాఖ్య కృషి చేయాలనీ సూచించారు. అనంతరం వివిధరంగాల్లో సేవలందిస్తున్న పలువురు మహిళా ప్రముఖులను మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి ప్రోత్సహించారు. అనంతరం దిశ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పిఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఉత్సవాల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

### మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్



**మోమిన్‌పెట్ మార్చి 8 (నవభూమి ప్రతినిధి)-** తెలంగాణ రాష్ట్రంలో మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ పేర్కొన్నారు. శనివారం మోమిన్ పెట్ మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆసుపత్రి లో మహిళలను సన్మానించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చందాలన్నారు మహిళలు ప్రతి పనిలోనూ నైపుణ్యం కలిగి ఉంటారని అన్నారు. అభివృద్ధి చెందాలంటే మహిళలతో సాధ్యమవుతుందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిజ్జు కృష్ణ పరమారెడ్డి జైపాల్ వెంకట్ రవి ఆనందం శ్రీకాంత్ ప్రకాష్ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బొంపల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం





**పరిగి,మార్చి 8 (నవభూమి)-** దోమ మండలం బొంపల్లి గ్రామం లో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కృషి తో ఎన్ ఎస్సి సబ్ ప్లాన్ నిధుల ద్వారా మంజూరు అయినా సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మండల పిఎసిఎస్ చైర్మెన్ యాదవ రెడ్డి,దోమ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శాంత్ కుమార్ పంచాయతీ కార్యదర్శి మీనా పూజ చేసి ప్రారంభించారు .ఈ సందర్బంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో, గ్రామ కాంగ్రెస్ పార్టీ పెద్దలు అంతిరెడ్డి,నర్సింహా రెడ్డి మాజీ సర్పంచ్ గందే రాములు,కార్యకర్తలు,బాల్ రాజ్,బాబు, శేఖర్, రాము, మల్లారెడ్డి, బసీర్, భాస్కర్,బి యాదయ్య, యాదయ్య, కృష్ణ, మహేష్, యాదయ్య, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# వీపనగండ్ల మండలంలో
# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి జూపల్లి







**వీపనగండ్ల మార్చి 9 నవభూమి-** వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లీ,గోపాల్ దీన్నే,రంగవరం,గోవర్ధన గిరి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపనలు చేశారు.సంగినేనిపల్లి గ్రామంలో 35 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం.10 లక్షల రూపాయలతో పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం.గోపాల్ దీన్నే గ్రామంలో నూతన గ్రామ పంచాయితీ భవన ప్రారంభోత్సవం.2.12 కోట్ల రూపాయలతో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ శంకుస్థాపన 10 లక్షల రూపాయలతో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా సీసీ రోడ్ నిర్మాణ పనులు,రంగవరం గ్రామంలో1.2 కోట్ల రూపాయలతో రంగవరం నుంచి గోవర్ధనగిరి కి బి టి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన 80 లక్షల రూపాయలతో రంగవరం - నాగసానిపల్లి వీటి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన,గోవర్ధనగిరి గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్ నిర్మాణ పనుల శంకుస్థాపన లు చేసిన మంత్రి జూపల్లి.ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్,విద్యుత్తు శాఖ,రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ గోదాల బిరయ్య, వనపర్తి జిల్లా ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, సుదర్శన్ రెడ్డి, బాల్ రెడ్డి, చిన్నారెడ్డి, రామ్ రెడ్డి, వెంకట రాజయ్య, ఎస్ రవీందర్ రెడ్డి, మీసాల మోహన్, బుచ్చున్న, ధనుంజయుడు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం 'జయహెూ, జనయిత్రీ'

- అంటూ ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- మహిళా ఉపాధ్యాయులకు శాలువాలతో సన్మానం





**చేవెళ్ల, మార్చి 08 నవభూమి:** అవకాశాల్లో సగం.. అన్నింటా సగం.. అంటూ విధిరాతను ఎదిరించి ఆత్మగౌరవానికి ప్రతీక నిలుస్తూ.. ఎందరో నారీమణులు చరిత్రలో తమకంటూ ఓ స్థానాన్ని సాధించుకున్నారని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరోజు ఉద్ఘటించారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా హస్తినాపురంలో డివిఎల్ఆర్ ఫంక్షన్ హాల్లో ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ..సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో, స్వశక్తితో తమ ఆర్థిక అవసరాలను తామే తీర్చుకోగలిగే నిరంతర జీవనాధార అవకాశాలు తామే స్వయంగా నిర్మించుకోగలిగే ఉన్నత స్థితికి చేరుకుని స్త్రీ శక్తి ఏంటో ప్రపంచానికి తెలియజెప్పుతూనే ఉన్నారని, విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారని, మానవ వనరుల సంపూర్ణ వినియోగంలో వీరి పాత్ర కూడా కీలకం

అని, రంగం ఏదైనా ఉన్నత శిఖరాలను చేరుకుని పురుష శక్తికీ తామేమీ తీసిపోమని చాటిచెపుతోందని ఉపన్యాసిసంచారు. స్త్రీ శక్తి తాము ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు ధీటుగా విజయాలు సాధిస్తున్నారని కొనియాడుతూ ప్రశంసలు కురిపించారు. అనంతరం మహిళ ఉపాధ్యాయులకు శాలువాలు, మెమెంటోలతో, పూలు పండ్ల బొకేలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరోజు, బ్రహ్మచారి, జిల్లా అధ్యక్షులు ఎస్. నరసింహ , జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సుధాకర్ , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.సుగుణ , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు పద్మశ్రీ శైలజ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- లేనిపక్షంలో 15 నుండి విధులు బహిష్కరిస్తాం
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్

**చేవెళ్ల, మార్చి 08 నవభూమి :** గ్రామపంచాయతీ కార్మికులకు ఇవ్వాల్సిన 3 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ డివిజన్ ఉపాధ్యక్షులు నాగేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల తరహా గ్రీన్ ఛానల్ ద్వారా జనవరి 1 నుండి ప్రతి నెల చెల్లిస్తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వ మాట ప్రకారం వెంటనే వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్టీఓలలో నిలిచిపోయిన బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని, గ్రామపంచాయతీ బ్యాంకు ఖాతాలపై ఫ్రీజింగ్ ఎత్తివేయాలని, అదేవిదంగా ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఒక పూట పని విధానం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే మూడు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో మార్చి 15 నుంచి విధులు బహిష్కరించి ఆందోళన,



పోరాటాలకు సిద్ధమవుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ డివిజన్ మహిళా కన్వీనర్ సుజాత, ఉపాధ్యక్షులు నాగేష్, భూపాల్,స్వామి, రామ్ చందర్, మనీలా,సుజాత, గట్టయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు ప్రారంభోత్సవం

## చెరువుతో రూ.15 లక్షల సిసి రోడ్డు నిర్మాణం

## దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**చేగుంట మార్చు 9 నవభూమి-** మెదక్ జిల్లాలోని చేగుంట మండలం బోనాల కొండాపూర్ గ్రామ%శీ% లో లిదుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో వారి " 15 లక్షల నిధులతో" సీసీ రోడ్ పనినీ ప్రారంభించినరు ఈ సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెగరి రమేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగమ్మ గారి గోపాల్ రెడ్డి, గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ తోట రమేష్ గుప్త,శ్రీకాంత్ రెడ్డి, సీసీ రోడ్ కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్,నర్సింలు ,ప్రభాకర్,బాలరాజు, తదితరులు పాల్గొన్నారు

## గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బిజెపి మహిళ మోర్చ అధ్యక్షురాలు కల్పనా రెడ్డి

**వీపనగండ్ల, మార్చి 9 నవభూమి-** కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో గురుకుల పాఠశాలలో మార్చి 8 జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు కొల్లాపూర్ బిజెపి పార్టీ మండల మహిళ మోర్చా అధ్యక్షురాలు మేడిపల్లి కల్పనా రెడ్డి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అలాగే ఉపాధ్యాయురాలను శాలువలతో ఘనంగా సన్మానం చేశారు. అలాగే ఉపాధ్యాయురాలు మహిళా మోర్చా అధ్యక్షురాలకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు మేడిపల్లి కల్పనా రెడ్డి మాట్లాడుతూ,,, మహిళలు లేకపోతే సృష్టి నిర్మాణం లేదని, మహిళలు అన్ని రంగాలలో ఉన్నత స్థానంలో ఉండాలని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని ఇది చాలా శుభ పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కవిత, కానిస్టేబుల్ , రాధా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# అడవిలో మంటలు..ఫలించని ఫైర్ లైన్ పనులు

- కాలి బూడిదవుతున్న అటవీసంపద
- మేత కోసం విలవిలలాడుతున్న వన్యప్రాణులు

**జన్నారం నవభూమి:** వేసవిలో అగ్గి ముప్పుకు అడవి దగ్ధమవుతుంది. టైగర్ జోన్ లో అడవి, వన్యప్రాణుల రక్షణ కోసం ఎన్నో చర్యలు. తీసుకోవాల్సి ఉంటుంది. కానీ గత పదిహేను రోజులుగా అక్కడక్కడ అడవిలో మంటలు చెలరేగుతున్నాయి. కడెం, జన్నారం, ప్రధాన రహదారి పక్కన ఉడుంపూర్, ఇంధన పెల్లి లో అడవిలో మంటలు వ్యాపిస్తున్నాయి. ఇప్పటివరకు చేపట్టిన ఫైర్ లైన్ పనులు ఫలితం ఇవ్వలేదు. రెండో దశ చేపట్టే ఫైర్ లైన్ పనులపై ఇప్పటికి దృష్టి సారించలేదు దీనివలన అడవిలో చెలరేగుతున్న మంటలకు అటవీ సంపద బుగ్గిపాలవుతుంది. మేత కరువవడంతో వన్యప్రాణులు ఆహారం, ఆవాసల కోసం విలవిలాడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం 2012లో టైగర్ జోన్ 42 వ సంరక్షణ కేంద్రంగా ప్రకటించింది. కవ్వాల్ అభయారణ్యాన్ని పులుల రక్షణ కోసం ప్రభుత్వం ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంది. 892, 23 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణాన్ని కోర్ ఏరియాగా1123,212 చదరపు కిలోమీటర్ల మేర విస్తీర్ణాన్ని బఫర్ ఏరియాగా గుర్తించి టైగర్ జోన్ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అయినప్పటికీ ప్రతి ఏడాది




వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో మంటలు వ్యాపిస్తున్నాయి. ఇప్పటికైనా టైగర్ జోన్ లో మంటలు వ్యాపించకుండా అడవి, వన్యప్రాన్ల రక్షణ కోసం చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆటవీ శాఖ ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# గ్రామాలను కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది:మంత్రి జూపల్లి



**వీపనగండ్ల, మార్చి 9 నవభూమి-** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో గ్రామ ప్రజల కోరిక మేరకు తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి గ్రామ ప్రజలు గ్రామంలోని సమస్యలు చెప్పేటప్పుడు మంత్రి సమస్యలు విన్నారు. ఇటీవల సి.సి రోడ్లకు, మురుగు కాల్వల నిర్మాణం కోసం, మిషన్ భగీరథ త్రాగునీరు పైప్ లైన్ నిర్మాణం పనులకు కోసం నిధులు మంజూరు చేయించిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. సింగోటం గోపాల్ దీన్నే రిజర్వాయర్ లింక్ కాలువ నిర్మాణాలను త్వరగా చేపట్టాలని గ్రామ ప్రజలు కోరారు.



గ్రామంలోని రైతుల పంటలకు సాగునీరు చివరి ఆయకట్టు వరకు ఇవ్వాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజలు చెప్పిన సమస్యలను ఓపికతో విన్న మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని త్రాగునీరు సాగునీరు సమస్యలు లేకుండా చూడాలని అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక అధికారి కల్వరాల నరసింహ, మాజీ మార్కెట్ చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ జడ్.పి.టీ.సి కృష్ణ ప్రసాద్, వెంకట రాజయ్య, సింగయ్య శెట్టి,కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

- ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి



**పరిగి,మార్చి 8 (నవభూమి)** దోమ మండల పరిధిలోని రాకొండ,బ్రాహ్మణపల్లి పెద్ద తండా,బ్రాహ్మణపల్లి,గొట్ల చెల్క తండా మొదలైన గ్రామాలలో శనివారం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులతో కలసి రాకొండ గ్రామంలో ఎంజీఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధుల ద్వారా 5లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించి బ్రాహ్మణపల్లి పెద్ద తండాలో 6లక్షలు బ్రాహ్మణపల్లి గ్రామంలో 9లక్షలు ,గంజిపల్లి గ్రామంలో 6లక్షలు ,గొట్ల చెల్క తండాలో 4లక్షలు దిర్సంపల్లి తండాలో 4లక్షలు,కొండాయిపల్లి గ్రామంలో 5లక్షలు,బట్లచందారం గ్రామంలో 3లక్షలు, మల్లేపల్లి గ్రామంలో 4లక్షలు సి ఆర్ ఆర్ నిధులు 4లక్షలు దాదాపూర్ గ్రామంలో 9లక్షలు, సి



ఆర్ ఆర్ నిధులు10 లక్షలు,కొత్తపల్లి గ్రామంలో 4లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో గ్రామాలు తండాలు మరింత అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి,చైర్మన్ పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ శాంత కుమార్, ఏఎంసి డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ యాదయ్య గౌడ్, అంతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాములు నాయక్, మొదలయ్య గౌడ్,శంకర్ నాయక్,రాఘవేందర్ రెడ్డి,రవి, ప్రేమ్ చాపల లక్ష్మయ్య, చాపల వెంకటయ్య, వెంకట్రాంరెడ్డి, కే చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.